

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 04, జూన్ 2025 పేజీలు - 8


విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే......

# ప్రభుత్వ ఆశయం

## వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఏ.జానయ్య





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రానున్న రెండు, మూడేళ్ళలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఏ.జానయ్య తెలిపారు. ఇందుకుగాను 430 మంది వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల పర్యవేక్షణలో నాణ్యమైన విత్తనాలను రూపొందించి వాటిని రాష్ట్రంలోని 11 వేల రెవెన్యూ గ్రామాలలోని 40 వేల మంది రైతులకు ఫౌండేషన్ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. "నాణ్యమైన విత్తనం- రైతు నేస్తం" పేరున వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన ఫౌండేషన్ సీడ్ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధుల ద్వారా 300 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మంగళవారం నుండి రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల ద్వారా రెవెన్యూ గ్రామానికి ముగ్గురు లేదా నలుగురు రైతుల చొప్పున ఈ ఫౌండేషన్ సీడ్ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన విత్తనాలను ఎంపిక చేసిన రైతులు ఈ సంవత్సరం వాటిని వినియోగించి మంచి పంటలు పండిస్తే వచ్చే సీజన్ కు వారు ఆ విత్తనాన్ని వినియోగించుకోవడంతో పాటు, ఇతర రైతులకు ఇదే విత్తనాన్ని సరఫరా చేస్తే విత్తనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రానున్న సీజన్లో మంచి పంటలు పండించుకోవచ్చని అన్నారు. "నాణ్యమైన విత్తనం- రైతు నేస్తం" పేరుమీద మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ కు ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి రైతు వేదికలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులు నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసినట్లయితే తిరిగి దానిని ఇతర రైతులకు ఇవ్వడం ద్వారా రానున్న రెండు, మూడు ఏళ్లలో రాష్ట్రంలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించిన వారమవుతామని అన్నారు. ఈ సంవత్సరం తొలకరి ముందే ప్రారంభమైనందున కొన్ని గ్రామాలలో నకిలీ విత్తన కంపెనీలు విత్తనాల పేరిట రైతులను మోసం

మిగతా 3లో

# భూ భారతి చట్టం ద్వారా రైతులు సమస్యలు పరిష్కరించుకోవాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భూ భారతి చట్టం ద్వారా రైతులు భూ సమస్యల శాశ్వత పరిష్కారం పరిష్కరించుకోవాలని, అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని,జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచించారు.మంగళవారం తుర్కపల్లి మండలం గోపాల్ పూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు.భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు.భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భు భారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు.దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన,విచారణ కోసం వచ్చే రెవెన్యూ

మిగతా 3లో

# భవిత కేంద్రాల నిర్మాణం పనులను కలెక్టర్ తనిఖీ

**నల్గొండ జిల్లా బ్యూరో**

భవిత కేంద్రాల నిర్మాణ పనుల తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న భవిత కేంద్రం నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవిత కేంద్రాలలో తప్పనిసరిగా ర్యాంపు, రైలింగ్, టాయిలెట్లు,తగు నీరు వంటి కనీస మౌలిక వసతులు ఉండేలా చూడాలని, ఆక్టివిటీ రూమ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, భవిత కేంద్రాలు పూర్తిగా సద్వినియోగం అయ్యేలా నిర్మాణాలు చేపట్టాలని అసిస్టెంట్ ఇంజనీర్ రాజేష్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ తదితరులు ఉన్నారు.



# రెవెన్యూ గ్రామ సభలను సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025 రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గరిడేపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రెవెన్యూ అధికారులు రెవెన్యూ గ్రామాలలో ముందుగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం జిల్లాలోని తిరుమలగిరి మండలంలో గల జలాల్‌పురం గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. సదస్సులో దరఖాస్తుల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా సదస్సులో దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను అందించాలన్నారు. సదస్సులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులు రాయడానికి సహకరించాలన్నారు. రెవెన్యూ సదస్సులు పక్కా ప్రణాళికలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల నుండి రెవెన్యూ అంశాలపై దరఖాస్తులు స్వీకరిస్తామని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులన్నింటికి తప్పక రసీదు ఇస్తారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను విచారణకు వచ్చిన అధికారులకు గ్రామస్థాయిలో అందరూ



# 10వ తరగతి ప్రతిభా పురస్కారం అందుకున్న బైరవోని అఖిల్

## అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామానికి చెందిన బైరవోని యాదయ్య శివ కుమారి దంపతుల కుమారుడు అఖిల్ 10వ తరగతి ప్రతిభా పురస్కారం అందుకున్నాడు. మంగళవారం హైదరాబాద్‌లో 2024-25 సంబంధించి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిభ పురస్కారాలు అందజేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి 7గురు విద్యార్థులు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బైరవోని అఖిల్ మిర్యాల గూడ అవంతి పురం బీసీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి 600మార్కులకు గాను 577మార్కులు సాధించాడు. అఖిల్ ప్రతిభా పురస్కారంతో పాటు రూ.10,000 నగదును గురుకులాల రాష్ట్ర కార్యదర్శి సైదులు చేత అందుకున్నాడు. ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని ఆయన అన్నారు.

# తెలంగాణలో ప్రత్యేకమైన ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

## టిఆర్‌జిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రామావత్ నరేష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన గిరిజన జాతుల హక్కులను వారి ప్రయోజనాలను పరిరక్షించడంలో ఎస్టీ కమిషన్ సహాయపడుతుందని అన్నారు. తెలంగాణలో ఎస్సీ ఎస్టీలను కలిపి ఒకటే కమిషన్ ఉండటం వలన గిరిజనులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. అందుకే రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గిరిజన జాతుల సమస్యలను వారి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

# రామాజీపేట గ్రామములో రెవెన్యూ సదస్సు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మంగళవారం రెవెన్యూ సదస్సులలో బాగంగా రామాజీపేట గ్రామములో భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో భూసమస్యలకు గురించి దరఖాస్తులు స్వీకరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో తహసీల్దార్ రెవెన్యూ ఇన్‌స్టక్టర్ లు గ్రామస్తులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బీజేపి పెన్‌పహాడ్ మండల సమావేశం

## నూతన మండల కార్యవర్గం నియామకం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ పెన్‌పహాడ్ మండల కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి మధు ఆధ్వర్యంలో జెఎస్‌వి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నూతన మండల కమిటీని ప్రకటించడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శులుగా బొలిశెట్టి పిచ్చయ్య, గూడెపురి శ్రీను, ఉపాధ్యక్షులుగా బొంత ఉపేందర్, మామిడి సంధ్య, చామకూరి వెంకటేష్, భూక్య నాగరాజు, కార్యదర్శులుగా తౌడోజు జనార్ధనా చారి, బొల్లక సైదులు, ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, మామిడి మౌనిక, కోశాధికారిగా జూలకంటి శ్రీలతలను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను సంకినేని శాలువాతో సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో పేదరికం తగ్గింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకురావడం జరిగింది. రైతుల కోసం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, చిరు వ్యాపారుల కోసం ముద్రా రుణాలు, విశ్వకర్మ యోజన లాంటి అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇండ్లను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఇందిరమ్మ ఇండ్లుగా ప్రచారం చేసుకుంటుంది.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతుబంధు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి... రైతు పండించిన ధాన్యం ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు చేస్తుందో తెలియని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే కేంద్రం అందించే సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రంలో అమలవుతాయి. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల సభ్యులందరూ మండలంలో పార్టీ పటిష్టత కోసం సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబీద్, జిల్లా నాయకులు పోకల రాములు, తూముల సాయి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నెమ్మది నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాపర్తి వెంకన్న, మండల నాయకులు చెన్ను రమణారెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం స్థానిక మిర్యాలగూడ రైతు వేదిక నందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం వారు పంపిణీ చేస్తున్న కేఎన్ఎం 1638 వరి విత్తనాలను మినికిట్ రూపంలో పంపిణి కార్యక్రమంలో 48 వరి విత్తనాలు ప్యాకెట్లు 24 పెసర ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మన స్థానిక మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు పండించి తమ గ్రామాలలోనే రైతులకు తక్కువ ధరలకు విత్తనాలను ఇచ్చి గ్రామ గ్రామాలలో నాణ్యమైన విత్తనాలు రైతులే పంటలుగా వేసి మిగతా రైతులకు విత్తనాలుగా ఇస్తే విత్తన నాణ్యత పెరిగి రైతులకు 10 నుంచి 15% దిగుబడి అధికంగా వస్తుందని అందువల్ల నకిలీ విత్తనాలను అరికట్టవచ్చని సూచించారు. పంట రోగాల భారీ నుంచి తప్పించుకొని రైతులకు అధిక అధిక లాభాలు వస్తాయని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారుల శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటిస్తూ వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు వస్తాయని రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల నేలలోని భూసారం తగ్గి పంటలు రోగాల బారిన పడతాయని కావున రైతు సోదరులు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసి కలియాదున్నడం వల్ల నెలలోసారం పెరిగి అదిగదిగుబడులు పొందవచ్చని సూచించారు. తొలకరి వర్షాలు మొదలయ్యాయని జూన్ 12 తారీఖున ఏరువాక కార్యక్రమాన్ని గ్రామ గ్రామాలలో రైతు సోదరులు నిర్వహించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఏడీఏ ఇంచార్జ్ సైదా నాయక్, ఏఈఓలు షఫీ రమేష్ గోపి బిందు అఫ్రిన్ రైతులు గాయం ఉపేందర్ రెడ్డి, పోలగాలి వెంకటేష్, సారధి శంకర్ రెడ్డి, గుండు నరేందర్, ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ జిందా, మాజీ ఎంపీటీసీ ధర్మాన్నయ్య, సూర్య నాయక్, రైతులు చెల్లా రెడ్డి, శ్రీనివాస్ ఇతర రైతులందరూ పాల్గొన్నారు.

# బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మంగళవారం హైదరాబాదు ప్రజా భవన్‌లో మాజీ మంత్రి, తెలంగాణ ప్రణాళిక సంఘం చైర్మన్, తెలంగాణ ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జి.చిన్నారెడ్డికి దివ్య ఐఏఎస్ మేడమ్‌కి తెలంగాణ ప్రజాభవన్‌లో తెలంగాణలో ఉన్న అన్ని తండాలకు ఎస్‌టి గ్రామపంచాయతీలకు రెవిన్యూ గ్రామాలు చేయాలనీ, తండాలకు కొత్త రేషన్ షాపులు ఇవ్వాలని, మా ప్రశాంతపురి గ్రామ పంచాయతీకి ప్రత్యేక నిధులు ఇవ్వాలని తెలంగాణలో గిరిజనులు అభివృద్ధి చెందాలంటే గిరిజనులకు(నేనావత్ బాలునాయక్)కి మంత్రి పదవి కేటాయించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రశాంతపురి తండాకు చెందిన కేతావత్ కిషన్‌నాయక్ అన్నారు.




# టిబి వ్యాధి లేని మండలంగా తీర్చిదిద్దాలి డాక్టర్ స్రవంతి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : టిబి వ్యాధి లేని మండలంగా తీర్చిదిద్దాలి మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో కొన్ని రోజులుగా టీబి, షుగర్ వ్యాధులపై క్యాంపు నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. మండల పరిధిలోని మంగళవారం చెట్ల ముకుందాపురం గ్రామంలో నిక్షయ శివిర్-2 క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 40 మంది నుండి తెమడ (కళ్లె) నమూనాలను సేకరించి సిబినాట్ ల్యాబ్‌కు పంపించడం జరిగింది. వీరికి షుగర్ టెస్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంపిహెచ్ఈఒ భూతరాజు శ్రీనివాసులు, యల్.టి.లింగాల రాజు, యంపిహెచ్ఏ పి.మధు, యస్‌టియస్ ఫ్రిన్సి, ఏయన్‌యంలు ఇందిర, సునీత, ఆశా కార్యకర్తలు కే.నాగలక్ష్మి, వి.ఉర్థమ్మ, బి.రాధ, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆశయం

*(మొదటిపేజీ తరువాయి)*

చేసేందుకు సిద్ధమయ్యాయని, నకిలీల బెడద లేకుండా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన రిజిస్టర్డ్ విత్తనాలనే వాడాలని ఆయన కోరారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సీడ్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఒకవేళ విత్తన వినియోగంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల దృష్టి తీసుకురావాలని కోరారు. యాసంగిలో వరికి బదులుగా పప్పు ధాన్యాలు పండించాలని, దాని ద్వారా దీర్ఘకాలంలో నేల సారవంతంగా ఉండటమే కాకుండా, మంచి గిట్టుబాటు ధరలు వచ్చేందుకు, రైతుకు లాభదాయకంగా ఉండేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల రైతులు మోసపోకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా విత్తనాలను రూపొందించి వాటిని రైతులకు పంపిణీ చేయడం ద్వారా తిరిగి రైతులు అదే విత్తనాలను ఉపయోగించి నాణ్యమైన పంటలు పండించుకునేందుకు చేపట్టిన విత్తన పంపిణీ కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నల్గొండ జిల్లాలో ఉన్న 564 రెవెన్యూ గ్రామాలలో గ్రామానికి ముగ్గురు లేదా నలుగురు చొప్పున రైతులకు ఇన్పుట్ సీడ్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో 12 లక్షల ఎకరాలలో వ్యవసాయ సాగుకు ఆవకాశం ఉందని, అనేకమంది రైతులు వివిధ విత్తనాల కొనుగోలు సందర్భంగా నకిలీ విత్తనాల బారిన పడి మోసపోతున్నారని, అలా కాకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ఫౌండేషన్ సీడ్ పంపిణీ చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఒకే రకమైన విత్తనాన్ని వాడటం వల్ల పురుగుల బెడద ఎక్కువగా ఉండి నష్టపోయే అవకాశం ఉందని, అందువల్ల రైతులు రిజిస్టర్ సీడ్ నే వాడాలని ,ఒకే విత్తనం కాకుండా వివిధ రకాల విత్తనాలు వాడాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలో వరితోపాటు, పత్తి, పప్పు ఎక్కువగా సాగు చేస్తున్నారని, వరికి సంబంధించి విత్తనానికి ఎవరిపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా మన రైతులే సరైన వరి విత్తనాలు ఉత్పత్తి చేస్తున్నారని, ఆ విత్తనాలు వాడడం ద్వారా ఉత్పాదకత పెరుగుతుందని, నకిలీ విత్తనాల బారిన పడకుండా ఉండొచ్చని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1600 మంది రైతులకు అన్ని రెవెన్యూ గ్రామాలలో ఇన్పుట్ సీడ్ ను అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన కనగల్ రైతు పల్లేటి రాంరెడ్డి మాట్లాడుతూ రెండవ పంటలో తప్పనిసరిగా పప్పు ధాన్యాలు, ఇతర పంటలు సాగు చేసే విధంగా ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. మరో రైతు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కృషి పప్పుధాన్యాలను ప్రోత్సహించడంతోపాటు, విత్తనాలు సరఫరా చేయాలని, ఈ ప్రాంతంలో కందులకు ఎక్కువగా డిమాండ్ ఉందని, కంది విత్తనాలను పంపిణీ చేస్తే రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్, సంచాలకులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మేలైన విత్తనం ఎంపిక,వాటి ప్రయోజనాలు, వరికి బదులుగా వేసే ప్రత్యామ్నాయ పంటలు, పురుగుమందుల వాడకం తగ్గింపు తదితర అంశాలపై రైతులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి తో కలిసి రైతులకు వరి ఫౌండేషన్ సీడ్ ను పంపిణీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ నిర్మాణంలో ఉన్న ఎమ్మార్సీ భవనం, భవిత కేంద్రం నిర్మాణ పనులను తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ర్యాంపు, రైలింగ్, టాయిలెట్లు వంటి ముఖ్యమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్లను ఆదేశించారు. కాగా ప్రాథమిక పాఠశాలలో సుమారు 7.8 లక్షల రూపాయల వ్యయంతో ఒక హాలు, సిడబ్ల్యూఎస్ టాయిలెట్లనిర్మాణాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. అనంతరం జిల్లా కలెక్టర్ అనిశెట్టి దుప్పలపల్లి లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేసి భూముల సమస్యల పరిష్కారానికై స్వీకరిస్తున్న దరఖాస్తులు, సమస్యలు, తదితర అంశాలను పరిశీలించారు .రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పరుశురామ్ ఉన్నారు.

# రెవెన్యూ గ్రామ సభలను సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు వినియోగించుకోవాలి

*(మొదటిపేజీ తరువాయి)*

సహకరించాలని కలెక్టర్ సూచించారు. భూ భారతి చట్టంలో అధికారుల వికేంద్రీకరణ చేయడం జరిగిందని ఎక్కువ శాతం దరఖాస్తులు తహసీల్దార్, ఆర్డివో స్థాయిలోనే పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈరోజు జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 91 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మెన్ చామంతి, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిపిఓ యాదయ్య, తహసీల్దార్ హరిప్రసాద్, ఆర్ఐ జాజిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అనిత, అజయ్, వినోద్, శ్రీశైలం, సిబ్బంది పాల్గొన్నారు.

# కడవరకు కమ్యూనిస్టు అభిమానిగా పిచ్చమ్మ



చిట్యాల, మేజర్న్యూస్ : కడవరకు కమ్యూనిస్టు అభిమానిగా పని చేసిన మాదరబోయిన పిచ్చమ్మను సిపిఎం నాయకులు మరువలేరని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం సిపిఎం మండల కమిటీ సభ్యులు మాదరబోయిన వెంకన్న తల్లి పిచ్చమ్మ సంతాప సభ జరిపారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని పిచ్చమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన కొడుకు వెంకన్నను సిపిఎం మండల నాయకులుగా తయారు చేయటంలో పిచ్చమ్మ పాత్ర కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి నర్సింహా, చిర్రబోయిన గట్టయ్య, రుద్రారపు పెద్దులు, లోడె విష్ణుమూర్తి, కిరణ్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా రైతులు సమస్యలు పరిష్కరించుకోవాలి

*(మొదటిపేజీ తరువాయి)*

బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు రైతుల పై నిర్లక్ష్యం వహించకుండా, రైతుల నుండి స్వీకరించే దరఖాస్తులను పారదర్శకంగా, పకడ్బందీగా పర్యవేక్షించి ఉన్నత అధికారుల సలహాలు సూచనలు పాటించి భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల తాసిల్దార్ గూగులోతు దేశ్య నాయక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ జాంగిర్, రఘు, రెవెన్యూ అధికారులు,సిబ్బంది గ్రామ రైతులు ఉన్నారు.

# మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేదే వ్యవసాయం

## – ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్న్యూస్ : మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేదే వ్యవసాయం అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువ రైతు లకు పంటల సాగు మెలకువల పై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ రైతుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ రైతులు ఎక్కువ రాబడిని పొందాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి ప్రధాన వనరు నీరేనని ఆ నీటిని తీసుకొచ్చే బాధ్యత నాది అన్నారు.మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా యజ్ఞం చేస్తున్నామని అన్నారు.ఉద్యానవన శాఖ రైతులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడిని సాధిస్తున్న యువ రైతులను గౌరవ ఎమ్మెల్యే సన్మానించారు. ఆధునిక పద్ధతుల ద్వారా ఉద్యానవన శాఖ సలహాలు సూచనలతో వ్యవసాయం చేస్తే అధిక రాబడి పొందవచ్చని ఈ సమావేశం ద్వారా రైతులకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి, మునుగోడు నియోజక వర్గ ఉద్యానవన శాఖ అధికారి విద్యాసాగర్, మండల వ్యవసాయ అధికారి ఏస్. పద్మజ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు మాధగోనీ నరసింహా గౌడ్, నికిల్, జి.మౌనిక, వెంకటేష్ నియోజకవర్గంలోని రైతులు అందరూ పాల్గొన్నారు.



# మన ఊరి పిల్లలను మన ఊరి ప్రభుత్వ బడిలోనే చేర్పిద్దాం

## టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు

## – విద్యార్థుల నమోదు ప్రచార జాతా ప్రారంభించిన మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు



మునుగోడు, మేజర్న్యూస్ : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను ప్రారంభించినారు.అనంతరం మండలంలోని గూడపూర్ కొరటికల్, మునుగోడు, సింగారం, ఊకోండి, పులివెల, కోతులారం, ఇప్పర్తి, కిష్టాపురం తాళ్ల వెల్లంల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, గేర నర్సింహలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని తెలిపారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని కోరారు. ఈ ప్రచార జాతాలో మునుగోడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిక్కుమల్ల రాములు, పెరిక నరసింహ, చండూరు, గట్టుప్పల మండల బాధ్యులు, సైదులు, గంగాధర్ వెంకటేశంలు పాల్గొన్నారు.

# చిలుకూరులో జాతరకు ముస్తాబైనా గంగమ్మ తల్లి దేవాలయం



చిలుకూరు, మేజర్న్యూస్ : సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలోని యాదవుల కుల దైవం అయిన గంగమ్మ తల్లి జాతర నిర్వహించుకునేందుకు యాదవులు సిద్ధమయ్యారు ఈ నెల 8, 9 తారీకుల లో జరిగే జాతరను గ్రామ ప్రజలు అందరూ కలిసి విజయవంతం చేయాలని గంగమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పుట్టపాక సత్యనారాయణ మరియు కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## సిర్పంగి స్వామి, సిపిఎం మండల కార్యదర్శి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా నిరంతరం పని చేస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 9,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు దేశంలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రజా సమస్యలు పాలకుల వైఖరి పై మూడు రోజులపాటు కేంద్ర రాష్ట్ర నాయకులు ఈ క్లాసుల ద్వారా వివరిస్తారని మరోవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న తీరుపై ప్రజల్లో వ్యక్తం అవుతున్న నిరసన పై చర్చించి భవిష్యత్ పోరాటకర్తవ్యాలను రూపొందించేందుకు ఈ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎంపిక చేయబడిన 400 మంది ప్రతినిధులు ఈ క్లాసుల్లో పాల్గొంటారని ప్రజలందరూ తమ సహకారాలు అందించి క్లాసుల విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి నాన్న చర్ల రమేష్,నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, బొక్క వెంకట్ రెడ్డి,వేముల నాగరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రంలో ఈ అకాడమిక్ సంవత్సరంలోనే

# సైనిక స్కూల్ ఏర్పాటు చేసి విద్యార్థులను ఆదుకోవాలి

## ప్రజా భవన్‌లో అధికారులను కలిసిన తల్లిదండ్రులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఈ అకాడమిక్ సంవత్సరంలోనే సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యార్థులను ఆదుకోవాలి అని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో చైర్మన్ జి.చిన్నారెడ్డికి దివ్య మేడమ్ ఐఏఎస్‌కి తెలంగాణ ప్రజాభవన్‌లో సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సంపాదించిన తెలంగాణ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి రాష్ట్రంలో వెంటనే సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసి లోకల్ విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలని ఈ అకాడమిక్ సంవత్సరంలోనే అడ్మిషన్లు తీసుకుని న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన తల్లిదండ్రుల ఆవేదనను కూలంకషంగా అధ్యయనం చేసిన అనంతరం సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి ఈ సంవత్సరం నుంచి తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి లోకల్ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసి అడ్మిషన్లు తీసుకుని వారికి న్యాయం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రాము సాగర్, ఐలయ్య, లక్ష్మణ్, మహేష్ స్వప్న, లావణ్య, సునీత, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు

## చింతపల్లి తహిసిల్దార్ రమాకాంత్ శర్మ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని 22 రెవెన్యూ గ్రామాలలో 3వ తేదీ మంగళవారం నుండి 18వ తేదీ వరకు ఆయా గ్రామాలలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు చింతపల్లి తహిసిల్దార్. రమాకాంత్ శర్మ తెలిపారు. దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈరోజు మంగళవారం నెల్వల పెల్లి , వర్కాల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. నెల్వలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు తహిసిల్దార్. రమాకాంత్ శర్మ, ఆర్ఐ.సునీత, రెవెన్యూ, సిబ్బంది, రైతులు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో పట్టా ఉన్న రైతులు, రైతులు, ఏమైనా సమస్యలు ఉంటే ఆయా గ్రామపంచాయతీలలో ఏర్పాటుచేసిన సదస్సులో అప్లికేషన్ పెట్టుకుంటే సత్వరమే పరిష్కరిస్తామని వారు అన్నారు. ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను తీరుస్తామని వారు తెలిపారు. ఆయా గ్రామాలలోని రెవెన్యూ అధికారులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ఉంటారని వారు తెలిపారు. వర్కాల గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ మమ్మద్ హర్షద్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. 2వ రోజు 4వ తేదీ కొక్కిరాల గౌరారం, పీకే మల్లేపల్లి, ఐదవ తేదీ తిరుమలాపురం, మదనాపురం, ఆరవ తేదీ ఉమ్మంతాలపల్లి, కురుమేడు, 9వ తేదీ నర్సర్లపల్లి, గోడకొండ్ల, పదవ తేదీ తీదేడు, పోలేపల్లి రాంనగర్, 11వ తేదీ చింతపల్లి, ఉమ్మాపురం, 12వ తేదీ అనాజిపురం, తక్కల్లపల్లి, 13వ తేదీ గడియ గౌరారం, కురుమపెల్లి, 16వ తేదీ ఉప్పరపల్లి, వింజమూరు/ కృష్ణరాయునిపెల్లి, 17వ తేదీ మల్లారెడ్డిపల్లి, 18వ తేదీ చాకలి షేర్‌పల్లి ఆయా గ్రామాలలో రెవెన్యూ అధికారులు పాల్గొంటారు అని తహిసిల్దార్ రామకాంత్ శర్మ తెలిపారు.

### సీఎం రాకకు అధికారులు అప్రమత్తంగా ఉండి

# ఏర్పాట్లను పకడ్బందీగా పర్యవేక్షించాలి

## - జిల్లా కలెక్టర్ హనుమంతు రావు

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈ నెల 6వ తేదీన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఆదేశించారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్, రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఇఇఅర్‌అండ్‌బి, ఎస్సీ ఇరిగేషన్, ట్రాన్స్‌పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఈఈ పంచాయతీ రాజ్, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో, హార్టికల్చర్ డిపిఆర్ఓ, సివిల్ సప్లై, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు,శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను, సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి, అధికారులు, శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ,ఈ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పీ సీఈఓ శోభారాణి, డిఆర్డిఏ నాగిరెడ్డి, ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్,పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



### దరఖాస్తులకు పరిమితం గాకుండా

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

## - ఆనగంటి వెంకటేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి




భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తులు తప్ప అమలుకు నోచుకోవడం లేదని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించాడానికై రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 50వేల నుండి 5లక్షల వరకు రుణాలను ఇస్తామని 6వేల కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షల 25వేల మంది వరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పతకం లబ్ది దారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, కాలయాపన చేయకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్ధిదారుల అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా ఈ పథకాన్ని అమలు చేయాలి అని వారు అన్నారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలి లేని యెడల డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా అనేక మంది అర్హత కలిగిన నిరుద్యోగ యువతి యువకులు రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకున్నారు. అని ఎలాంటి షరతులు లేకుండా అందరికీ రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని లేని యెడల గ్రామీణ స్థాయిలో ఆందోళన పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.వీరితోపాటు జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, మెట్టు శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు శానగొండ రాము, మదేబోయిన సుందరయ్య, వెంకటేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి స్వచ్ఛందంగా అసైన్డ్ పట్టా భూమిని ఇచ్చిన

# రైతును సన్మానించిన ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌నీ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 78లో నిర్మించాలనే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి రైతులు స్వచ్ఛందంగా తమ అసైన్డ్ పట్టా భూములను ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. మంగళవారం మునుగోడు పట్టణానికి చెందిన మేడి ముత్తయ్య తమకున్న మూడు ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఇవ్వడంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయానికి మేడి ముత్తయ్యను పిలిపించుకుని సన్మానించి, ప్రత్యేక అభినందనలు తెలిపినారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు

## - కోదాడ మండలంలోని అన్ని గ్రామాలలో పలువురు రైతులకు విత్తనాలు పంపిణీ





కోదాడ, మేజర్‌న్యూస్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. నాణ్యమైన విత్తనము, రైతన్నకు నేస్తము కార్యక్రమములో భాగంగా మంగళవారం కోదాడ మండల కాపుగల్లు గ్రామంలో రైతులకు ఉచితముగా విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా గ్రామానికి ముగ్గురు రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపుగల్లు గుడిబండ సింగల్ విండో చైర్మన్లు సూర్యం, శ్రీనివాసరెడ్డి, శాస్త్రవేత్త సంధ్యా రాణి, వ్యవసాయ అధికారిని రజని, రైతులు ప్రసాద్, జాబిశెట్టి ప్రసాద్, పాపిరెడ్డి, సంపేట సీతయ్య, పట్టాభి, నెమ్మది బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును ధ్వంసంచేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలి

వలిగొండ, మేజర్‌న్యూస్ : రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం వలిగొండ ఎంపీడీవోకు సాయి రెడ్డి పోసి రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ధ్వంసం చేసిన విషయంపై నాలుగు రోజుల క్రితం వలిగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వలిగొండ మండలం మొగిలిపాక మదిరె రేగుల బావికి వెళ్లే ప్రధాన రహదారిని భూపాల్ రెడ్డి అనే వ్యక్తి ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ విషయంపై ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి రోడ్డును గతంలో పనికాహార పథకంలో 30 సంవత్సరాల క్రితం వేయడం జరిగిందని, మరొకసారి ఉపాధి హామీ పథకం కింద రోడ్డును చదును చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిధులతో వేసిన రోడ్డును ఎవరు పడితే వారు ఇష్టానుసారంగా ధ్వంసం చేస్తుంటే ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత వ్యక్తుల పై చర్యను తీసుకొని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఆయనతోపాటుగా హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం




మునగాల, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా, మునగాల మండల కేంద్రంలోని మునగాల రైతు వేదికలో విత్తన పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్త రామకృష్ణ బాబు పాల్గొని రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం వరి, పెసర పంటలలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడినది. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడ తాయి. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు, వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో జూన్ 2వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించబడింది. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుంది. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారి బి.రాజు, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వర రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, రేష్మ, భవాని,నాగు రైతులు యాదగిరి, వెంకట్ రెడ్డి, నగేష్, కోటిరెడ్డి, నాగయ్య, వీరారెడ్డి, సైదులు, కపిల్, రామయ్య, అరవింద్, మట్టయ్య, రాధాకృష్ణ, కృష్ణ, శ్రీనివాస్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

# రైతు వేదికలో ఫౌండేషన్ విత్తనాలు పంపిణి

## ఒక్క రెవెన్యూ గ్రామంలోని ముగ్గురు రైతులకు విత్తనాలు పంపిణీ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మంగళవారం ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ ప్రోగ్రాంలో భాగంగా రైతులకు క్వాలిటీ సీడ్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వచ్చిన డాక్టర్. సుకృత్ పంపిణీ చేసి, వారు పాటించ వలసిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఒక రెవిన్యూ గ్రామంలోని ముగ్గురు రైతులకు ఈ విత్తనాలు ఇచ్చారు. వరి రకం కెఎన్ఎం .1638, 10 కేజీల బ్యాగు, పెసర రకం ఎంజిజి. 385, 3 కేజీల బ్యాగు విత్తనాలను చింతపల్లి రైతువేదికలో పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి. మండల విస్తరణ వ్యవసాయ అధికారులు నరసింహ, మధు, మౌనిక, అనంతలక్ష్మి, శ్రీలత, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.



# ప్రచార జాతర నిర్వహించడం అభినందనీయం

## - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కొరకు చేపట్టిన ప్రచార జాతను జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు ప్రారంభించి మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన సంఘంగా టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కొరకై ప్రచార జాత నిర్వహించడం అభినందనీయం, ఈ సంవత్సరం జిల్లాలో ఎస్ఎస్సి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించి రాష్ట్రంలో జిల్లాను ఏడవ స్థానంలో నిలిపినటువంటి ఉపాధ్యాయులను అభినందిస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన, అన్ని విలువలతో కూడిన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రచార జాత నిర్వహిస్తున్నామని, హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తున్నటువంటి టీఎస్ యుటిఎఫ్ కేవలం హక్కుల కొరకే కాదు బాధ్యతల కొరకు కూడా నిలబడుతుందని తెలియజేశారు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడం అనేది బాధ్యతగా తీసుకొని ఈరోజు జిల్లాలో ప్రచార జాత నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో ఎల్కేజీ యూకేజీ తరగతులు ప్రారంభించాలని, తరగతి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రాథమిక విద్య బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ఆడిడి కమిటీ కన్వీనర్ జే యాకయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపి తమ ఆదాయంలో ఎక్కువ మొత్తం ఫీజులు చెల్లించి అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్య అందుతుందని అందువల్ల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల పంపించాలని, రాబోయే కాలంలో మనమందరం కలిసి ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని సౌకర్యాల సమకూర్చు కొనుటకు కోసం కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.సత్యనారాయణ, టీజీజెఏసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, టిఎస్ ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే.మమత, కోశాధికారి బి.ముత్యాలు, కార్యదర్శులు కె.రాజగోపాల్, ఎస్ సుధర్మారెడ్డి, కే రవికుమార్, జీవీ రమణారావు, శ్రీదేవి, జిల్లా కమిటీ సభ్యులు సంగు వనిత, పి.గోపాలకృష్ణ, డి.వెంకన్న, బి.నర్సిరెడ్డి, డి.రవి, సుదర్శన్ రెడ్డి, పి మురళి, సయ్యద్, కె.వెంకన్న, సీనియర్ కార్యకర్తలు సంజీవరెడ్డి, బాలసుబ్రమణ్యం, జిల్లా విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి, సేక్టోరియల్ అధికారి పి.లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమోరీలలో వ్యర్థాల తొలగింపు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం వందరోజుల ప్రణాళికలో భాగంగా పెద్ద మోరీలోని వ్యర్థాలను తొలగించారు. వివిధ వార్డులలో తడి పొడి చెత్త సిగ్రిగేషన్‌కు సంబంధించి వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు పట్టణంలోని వ్యాపార సముదాయాలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాల్సిందిగా నోటీసులు జారీ చేశారు.

# ఒకేసారి మూడునెలల బియ్యం ఉచితంగా పంపిణీ

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



చండూర్, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని, పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయడాన్ని హర్షిస్తూ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ జీ చిత్రపటానికి బిజెపి నాయకులు మరియు రేషన్ బియ్యం తీసుకుంటున్న పేద మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేయడం జరిగింది. కరోనా కాలం నుండి దాదాపు నాలుగేండ్లుగా ఉచితంగా బియ్యం ఇస్తున్న మోదీ ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలికారు. మోదీజీ పేదల సంక్షేమం కోసం నిరంతరం తపిస్తూ పేదల పక్షపాతి అనిపించుకుంటున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు, కళ్లెం సురేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, పార్టీ ఉపాధ్యక్షులు పల్లెగోని చంద్రమౌళి, గండు శ్రీకాంత్ గౌడ్, పార్టీ కార్యదర్శి బూతురాజు వేణు, కోశాధికారి మంచుకొండ సాగర్, మున్సిపల్ కార్యవర్గ సభ్యులు కారింగు రాజు, బూత్ అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం, చెరుపల్లి కృష్ణ, ఉచిత బియ్యం తీసుకుంటున్న ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

## బొలగాని జయరాములు

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈ నెల 9 ,10, 11 తేదీలలో యాదగిరిగుట్ట పట్టణం లో జరుగుతున్న సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు కార్యకర్తలను కోరారు. మండల కేంద్రంలో పార్టీ జెండాల వద్ద ఆహ్వానాలను మండల కమిటీ సభ్యులకు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ దేశంలో రాష్ట్రం లో పరిపాలిస్తున్న ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి ఉన్నత వర్గాలకు కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరేలా తమ విధానాలను అనుసరిస్తున్నాయని నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో తగిన శ్రద్ధ చూపకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని ఈ సందర్భంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్వే చేసి వాటి పరిష్కారం కోసం ఆందోళనలో ఉద్ధృతం చేయాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వాలు ప్రజలు చైతన్యవంతమై తిరుగుబడే పరిస్థితి వచ్చినప్పుడే వారికి సమస్యల పై భయం ఉంటుందని ఆ చైతన్యాన్ని ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వడ్డేబోయిన మహేందర్, చీరాల ఉపేందర్, చెరుకు అనిల్, చిన్నబత్తిని రోమన్, కొల్లూరి రమేష్ , వంగపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం వాడినప్పుడు దిగుమతి పెరుగుతుంది

## డాక్టర్ భద్రు నాయక్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ప్రతి పంటలో నాణ్యమైన విత్తనం వాడినప్పుడే దిగుబడి పెరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం రాజేంద్రనగర్ మొక్కజొన్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భద్రు నాయక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం అనే అంశం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ భద్రు నాయక్ పాల్గొని రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రైతు స్థాయిలో విత్తనోత్పత్తి ఎలా చేసుకోవాలో వివరించడం జరిగింది. వరిపంట, పెసర పంట సాగు మెలుకువులను రైతులకు తెలియపర్చడం జరిగింది. ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తి పై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వబడతాయన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువాలన్నదే ముఖ్య ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి వెంకటేశ్వర్లు, సూర్యాపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ వీరన్న నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం టెక్నికల్ వ్యవసాయ అధికారి ప్రణవి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, శైలజ, వెంకట్‌రెడ్డి, రైతులు రమేష్ రావు, సుంకరి ఉపేందర్, రమేష్, రంగనాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం చౌరస్తాలో సిపిఐ జిల్లా 4వ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ నాడు స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ పార్టీ పోరాటం చేసి భారతదేశానికి ముఖ్య పాత్ర పోషించింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటటం నడిపి 10 లక్షల భూమి పేదలకు పంచింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం, తెలంగాణ సాధించడంలో ప్రత్యేక పాత్ర పోషించింది. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద కార్మిక, కర్షక, మహిళ, యువజన విద్యార్థి సంస్థ ప్రజల కోసం పోరాటాలు చేస్తుంది. 100 సంవత్సరాల పోరాట చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా నాల్గవ మహాసభలు సూర్యాపేట పట్టణంలోని రితిక ఇన్ హోటల్ ఈనాడు ఆఫీసు ఎదురుగా జరుగుతున్నది. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా కామ్రేడ్ కొనమనేని సాంబశివరావు, ఎమ్మెల్యే శాసన సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యం, శాసనమండలి సభ్యులు ఇతర నాయకులు పాల్గొననున్నారు. ఈ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సయ్యద్ ఫయాజ్ మియా, మండల సహాయ కార్యదర్శి సట్టు నర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇక్బాల్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు జంపాల మలయల్య, సుంచు సత్తయ్య, దేవర నరసయ్య, గుగులోత్ బీమా, పి.రాములు, దేవర వెంకన్న, గుగులోత్ రాజు, దేవర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నూతన భవనాలకు స్థల పరిశీలన



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారులు సందర్శించి పాఠశాలలో నూతన భవనాలకు స్థల పరిశీలన చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన స్వగ్రామమైన తాటిపాముల గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా గ్రామస్తుల కోరిక మేరకు 3 కోట్ల రూపాయలతో సిఎస్ఆర్ నిధులు పాఠశాల అభివృద్ధికి కేటాయించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఏఈ రంగారావు, కాంట్రాక్టర్ శ్రీధర్, గ్రామాల్లోని పాఠశాలను సందర్శించి నూతన భవనాలకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి గొప్పవేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః భూ సమస్యల పరిష్కారానికి గొప్పవేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025 రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గరిడేపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెవెన్యూ అధికారులు రెవెన్యూ గ్రామాలలో ముందుగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం జిల్లాలోని తిరుమలగిరి మండలంలో గల జలాల్‌పురం గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను అందించాలన్నారు. సదస్సులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులు రాయడానికి సహకరించాలన్నారు. గ్రామాల వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల నుండి రెవెన్యూ అంశాలపై దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులన్నింటికి తప్పక రశీదు ఇస్తారని వివరించారు. దరఖాస్తులను విచారణకు వచ్చిన అధికారులకు గ్రామస్థాయిలో అందరూ సహకరించాలని సూచించారు. భూభారతి చట్టంలో అధికారుల వికేంద్రీకరణ చేయడం జరిగిందని ఎక్కువ శాతం దరఖాస్తులు తహశీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కరించబడుతాయని తెలిపారు. ఈ రోజు జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 91 దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చాయని వివరించారు. ఈ సదస్సులో మార్కెట్ కమిటి చైర్మన్ చామంతి, డిఆర్డీఏ పిడి వివి అప్పారావు, ఆర్డీఓ వేణుమాదవ్, డిపిఓ యాదయ్య, తహశీల్దార్ హరిప్రసాద్, ఆర్ఐ జాజిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అనిత, అజయ్, వినోద్, శ్రీశైలం సిబ్బంది పాల్గొన్నారు.



# ఓపెన్ జిమ్మును ప్రారంభించిన ఎమ్మెల్యే






మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ప్రాంతంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మానవ జీవన శైలిలో వ్యాయామం అనేది చాలా ప్రధానమైనది ప్రతిరోజూ వ్యాయామం చేయడం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలం కూడా పెరిగి రోజంతా యాక్టివ్‌గా ఉంటామని ఆరోగ్యంగా కూడా బలంగా ఉండేందుకు వ్యాయామం చాలా అవసరం అని అన్నారు. పట్టణంలోని ఏర్పాటు చేసిన ఈ ఓపెన్ జిమ్ నీ బంగారు గడ్డ వాస్తవ్యులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిలుకూరి సక్కుబాయి, డిసిసి జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ దేశిడి శేఖర్ రెడ్డి, గిరి, జావిద్, గంధం రామకృష్ణ బంగారు గడ్డ ప్రజలు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.


# నాణ్యమైన విత్తనలు రైతన్నకు అందించడం ప్రభుత్వ లక్ష్యం

## – ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే లక్ష్యంగా రైతులతో కలిసి నిర్వహించిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముక లాంటి వారు మరి ముఖ్యంగా మన మిర్యాలగూడ నియోజకవర్గం మన దేశానికే అన్నపూర్ణ లాంటిది.. నియోజకవర్గంలో వ్యవసాయం పైనే ముఖ్యంగా సాగర్ ఎడమ కాలువ ఉండటం వలన వరి సాగు పైనే ఆధారపడే రైతులు అధికంగా ఉన్నారు. రైతుకి అధిక దిగుబడి రావాలి అంటే నీరు ఎంత ముఖ్యమో సరైన విత్తనం కూడా అంటే ముఖ్యం అందుకే రైతులకు అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందిస్తే రైతులు మరింత లాభపడే అవకాశం ఉంటుంది కాబట్టి.. ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రో,, జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. వారిచే ఈ వినూత్న పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి కూడా మా రైతన్నల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. వారు అందజేస్తున్న ఈ విత్తనాలను రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని తోటి రైతు సోదరులకు తక్కువ ధరకే అందజేయాలి అని అన్నారు.అలాగే జూన్ 12వ తేదీన ఏరువాక పౌర్ణమి నాడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్క రైతు నాగలి కట్టి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న పూజారి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చ నలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు, అర్చకులు ఆరుట్ల అనిల్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. గుట్టపై జరుగుతున్న దొంగతనాలపై విజిలెన్స్ కమిటి తో విచారణ జరిపించాలి.

# యాదగిరిగుట్టలో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టపై జరిగిన దొంగతనం పై పూర్తిస్థాయి సమగ్ర విచారణ కోసం ఐపీఎస్ స్థాయి అధికారితో విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరపాలని యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక లక్ష్మి నర్సింహ ఫంక్షన్ హాల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (యంల్), టిడిపి పార్టీల నాయకత్వం పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం టిడిపి నియోజవర్గ కన్వీనర్ రేగు బాలనర్సయ్య,సిపిఐ (యంఎల్) జిల్లా నాయకులు బేజాడి కుమార్,సిపిఐ మండల కార్యదర్శి కళ్ళేపల్లి మహేందర్, సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణలో పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్టపై ఈ మధ్యకాలంలో జరిగిన చింతపండు దొంగతనంపై ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను సస్పెండ్ చేసి అసలు దొంగలను రక్షించారని పూర్తిస్థాయిలో గుట్టపై జరుగుతున్న ఘటనలపై విచారణ కోసం ఐఏఎస్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చింత పండుకే రక్షణ లేనప్పుడు కోట్లాది రూపాయలతో నిర్మించిన బంగారపు గోపురానికి రక్షణ ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు.తెల్లవారు జమున రెండు గంటలకు కార్ పై రావడం, వంట రూముతాళం చెవి అవుట్ సోర్సింగ్ వల్ల వద్ద ఉండడం పై అధికారుల అస్తం ఉన్నది అనేది జగమెరిగిన సత్యమని అందుకే పూర్తి స్థాయిలో విచారణ జరపాలి అని డిమాండ్ చేశారు.కింది స్థాయి సిబ్బందితో వేసిన ఫైవ్ మెన్ కమిటి అనేది ఏమీ పనిచేయదని ముందే ఫలితం అంచనా వేయవచ్చు అని తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే యాదగిరిగుట్టకు ఐఏఎస్ అధికారిని పూర్తిస్థాయిలో నియమించాలని ఇంచార్జిల పాలన సరైంది కాదని తెలియజేశారు. జూన్ 06న అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈఓకి వినతిపత్రం ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మచ్చ నర్సింహ, నాయకులు చుంచు రాములు, సుబ్బారు పర్వతాలు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే వానకాలం పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాబోయే వానకాలం పంటల సాగు యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు పంటలు సాగు చేసుకోవాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్టు కిట్ ద్వారా మట్టిని పరీక్షించి రైతులకు పోషక లభ్యతను వివరించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో సుస్థిరమైన పద్ధతులు, శాస్త్రీయతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టిసారించాలన్నారు. రసాయన ఎరువుల పై ఖర్చు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపుకు రైతులు మళ్ళాలని అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై, వరిలో చీడపీడల యాజమాన్యంపై శిక్షణ కావాలి అని రైతులు కోరారు. పంట మార్పిడి అవశ్యకత, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. కే.వి.కే నందు లభించే వివిధ కూరగాయల, పండ్ల మొక్కల గురించి వివరించారు. వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలను తెలిపారు. ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వివిధ పంటలలో విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సాగులో ప్రధానంగా వరి, పత్తి ఇతర పంటల విత్తన ఎంపిక లో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా రైతుల పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చుని దాని వల్ల అధిక లాభాలు కలుగుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త రామకృష్ణ బాబు, భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారి బి.రాజు, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, రేష్మ, భవాని,నాగు రైతులు యాదగిరి, వెంకట్ రెడ్డి, నగేష్, నాగయ్య, వీరారెడ్డి, సైదులు, కపిల్, రామయ్య, అరవింద్, మట్టయ్య, రాధాకృష్ణ, కృష్ణ, శ్రీనివాస్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

# స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. సాయంత్రం 6:30కు ఆది మధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.